# తొలి అక్షరం

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 206 పేజీలు - 08 గురువారం 19 జూన్ 2025


## బేగంపేటకు బాంబు బెదిరింపు కాల్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 18:** బేగంపేట ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు కాల్ రావడం తీవ్ర కలకలం రేపింది. బుధవారం 10:30 గంటలకు బేగంపేట్ విమానాశ్రయంలో బాంబు ఉన్నట్లు కొందరు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సిబ్బంది బాంబ్ స్క్వాడ్‌కు సమాచారం ఇవ్వగా.. వెంటనే వారు అక్కడకు చేరుకుని ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. విమానాశ్రయంలోని ఉద్యోగులందరినీ బయటకు పంపించి బాంబు స్క్వాడ్, ఎస్పీఎఫ్ పోలీసులు క్షుణ్ణంగా సోదాలు చేశారు. అయితే విమానాశ్రయంలో ఎలాంటి బాంబు లేదని.. అదంతా ఫేక్ కాల్‌గా బాంబు స్క్వాడ్ గుర్తించింది. కాల్ చేసిన నెంబర్ ఆధారంగా ఆగంతకుడిని పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.



## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

- జి7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 18:** ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. మిగతావి 2లో





## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

- జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్
- డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి
- తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 18:** ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి మిగతావి 2లో

## సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

- పోలీసుల తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్
- కరికె కుంటయ్య కుటుంబానికి పరామర్శ



**తొలి అక్షరం/రాజన్న సిరిసిల్ల,జూన్18:** కాంగ్రెస్ హయాంలో సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు మారాయని పోలీసుల తీరు మారాయని సిరిసిల్ల శాసనసభ్యుడు, మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆత్మహత్యకు పాల్పడిన మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ నాయకుడు కరికె కుంటయ్య మృతదేహానికి నివాళులు అర్పించి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోనే మీడియాతో ఆయన మాట్లాడుతూ..బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌కు వస్తే వారిపైనే కేసులు నమోదు చేయడం సరికాదని అన్నారు. కరికవేణి కుంటయ్య తమ పార్టీ కార్యకర్త అని, ఈ నెల 16న హైదరాబాద్‌లో తనను ఎసిబి అధికారులు పిలిచినప్పుడు ఆయన హైదరాబాద్ వచ్చి తనకు ధైర్యం మిగతావి 2లో





## మావోలకు మరో ఎదురుదెబ్బ


- రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి
- మృతుల్లో అరుణ,గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు

**తొలి అక్షరం/రంపచోడవరం, జూన్ 18:** మావోయిస్టులకు మరో భారీ ఎదరుదెబ్బ తగిలింది. మరో అగ్రనేత హతమయ్యాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. దేవీపట్నం మండలం కొండమొదలు అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వీరిలో ఇటీవల మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత చలపతిరావు భార్య, స్పెషల్ జోన్ కమిటీ మిగతావి 2లో

## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

- నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం
- పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాయం
- ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్




## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

- 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్
- విచారణ జరిగే కొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్18:** ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కొన్ని పార్టీలు లేదా వ్యక్తులు ఎన్నికల పక్రియను ప్రభావితం చేస్తున్నారన్న నెపంతో, పలువురు కీలక రాజకీయ నాయకుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్లు వెల్లడవుతోంది. తాజాగా ఈ కేసులో 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మిగతావి 2లో

## ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

- 3వేల పాస్‌తో 200 ట్రిప్పులు ఫ్రీ
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 18:** ఫాస్టాగ్ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేవలం రూ. 3వేలు రీచార్జ్‌తో ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ పాస్ తీసుకుంటే 200 ట్రిప్పుల వరకు ప్రయాణించే అవకాశం ఉన్నట్లు ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ. 3వేలు రీచార్జ్ చేసుకుని దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు గడ్కరీ ప్రకటించారు. ఇక ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ రహదారిపైన ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహనాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్ అనేది ఒక చిన్న మిగతావి 2లో

## ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచన భేష్

- గడ్కరీ ప్రకటనను స్వాగతించిన పవన్ కళ్యాణ్



**తొలి అక్షరం/అమరావతి, జూన్ 18:** ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచనను ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ స్వాగతించారు. ఇదో మంచి ముందడుగని అన్నారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుందని పేర్కొన్నారు. టోల్ చెల్లింపులను సరళీకృతం చేస్తూ.. ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను అమలులోకి తీసుకొస్తున్నందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ.3వేల వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థిక ఉపశమనం కలగడం మాత్రమే కాదు.. దేశ వ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, వివాద రహిత హైవే ప్రయాణం సాకారమవుతుందన్నారు. దీని ద్వారా టోల్ ఎ÷-లాజాల సమీపంలో నివసిస్తూ రెగ్యులర్‌గా ప్రయాణించే వారికి ప్రయోజనం మిగతావి 2లో

## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## మావోలకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

సభ్యురాలు అరుణతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడుయ గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ ఏసీఎం అంజు ఉన్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. 2018లో డుంబ్రిగుడ సమీపంలో జరిగిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులో అరుణ నిందితురాలిగా ఉన్నారు. ఆమె స్వస్థలం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం. ఉదయ్‌పై రూ.25లక్షలు, అరుణపై రూ.20లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తీసుకురానున్నారు. కాల్పులు జరిగిన ప్రాంతానికి మారేడుమిల్లి సీఐ, దేవీపట్నం ఎస్సై, పోలీసు సిబ్బంది బయల్దేరారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై ఆరోపణలు వచ్చాయి. 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ మధ్యలోనే కనీసం 618 మంది నేతల ఫోన్లను ట్యాప్ చేశారట. ఇందులో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నాయకులు కూడా ఉన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి, కోటింరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి వంటి నాయకుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం ట్యాప్ చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సహా అనేక పార్టీల కీలక నేతలు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ లక్ష్యంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగంగా దర్యాప్తు కొనసాగిస్తోంది. నిన్న ఒక్కరోజే తొమ్మిది మంది సాక్షుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. అందులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య, గాంధీ భవన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు. ఇవన్నీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు ఇచ్చిన ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. ఈ రోజు పీసీసీ అధికార ప్రతినిధి జయపాల్ రెడ్డి సిట్ ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును కూడా విచారించారు.

## గాంధీభవన్‌లో వినతుల స్వీకరణ

### - సమస్యల పరిష్కారంపై మంత్రి తుమ్మల



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్18:** రాష్ట్రంలోని పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మంత్రి తుమ్మల తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు ప్రతివారం ఒక్కో మంత్రి గాంధీభవన్‌కు వచ్చి పేదల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. సమస్యలను బట్టి సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు వివరించారు. గాంధీభవన్‌కు వెళితే తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం, విశ్వాసం కలిగించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గాంధీ భవన్ నుంచి వచ్చే ప్రతి అంశానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించినట్టు మంత్రి వెల్లడించారు.

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగిస్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్‌ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

- నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం
- పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాయం
- ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 18:** బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్‌ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రైబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిదని మండిపడ్డారు. అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.

## సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాడని తెలిపారు.ఆరోజు రాత్రికల్లా ఇంటికి తిరిగివచ్చిన తరువాత ఏమైందో గాని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం అందడంతో మంచి వైద్యం అందించాలని పార్టీ నేతలకు సూచించానని అన్నారు.విషం తాగిన కుంటయ్య కిడ్నీలు ఫెయిలయ్యాయని, దురదృష్టవశాత్తు మంచి కార్యకర్తను కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. లోపల తుఫాన్ వంటి బాధలను దాచుకుని ప్రజల కోసం పనిచేసిన కుంటయ్య తనకు అన్యాయం జరుగుతోందని, తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయిస్తే అతనిపైనే కేసు నమోదు చేయడం దారుణమని మండిపడ్డారు. పోలీసుల తీరుతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన కుంటయ్య ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. పోలీసులు సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకోవడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం పోలీసుల తీరును అదుపులో పెట్టాలన్నారు. కుంటయ్య పెద్దకర్మ వరకు అయ్యే అన్ని ఖర్చులు పార్టీయే భరిస్తుందని అన్నారు. మృతుడి కుటుంబానికి అన్నిరకాలుగా తాము అండగా ఉంటామన్నారు. అతని ఇద్దరు పిల్లల చదువులు, పెళ్లిళ్లు అన్నీ పార్టీ చూసుకుంటుందని భరోసా ఇచ్చారు.మాజీ ఎంఎల్‌ఏ సుంకె రవిశంకర్, జడ్పి మాజీ ఛైర్మన్ తుల ఉమ, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పాల్గొన్నారు.

## ఏకశిలానగర్ లేఅవుట్‌ను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 18:** మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కొర్రెముల రెవెన్యూ పరిధిలోని ఏకశిలానగర్ లేఅవుట్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. పైసా పైసా జమచేసి పిల్లల భవిష్యత్ కోసం ఇంటి స్థలాలు కొనుగోలు చేస్తే.. స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ అనే వ్యక్తి కబ్జాలకు పాల్పడుతున్నారంటూ పలువురు కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన హైడ్రా కమిషనర్ ఏకశిలానగర్ లేఅవుట్‌ను పరిశీలించారు. ఇంటిస్థలం చుట్టూ ప్రహరీ నిర్మించుకున్నారని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. రెండ్రోజుల్లో ఇరువర్గాలతో భేటీ ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ పేర్కొన్నారు.

## సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వడం కుదరదు

- ఎసిబికి లేఖ ద్వారా కెటిఆర్ స్పష్టీకరణ




**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 18:** సెల్‌ఫోన్ అప్పగించాలన్న అంశంపై ఏసీబీ నోటీసుకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ లేఖ ద్వారా సమాధానం పంపారు. తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే ఈ చర్యను అంగీకరించేది లేదని తెలిపినట్లు సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు. సెల్‌ఫోన్ స్వాధీనం ప్రాథమిక హక్కులకు, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందని, ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. ఏసీబీ అధికారుల ఆదేశాలపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చించారు. అనిశా అధికారులు ఆదేశించినట్లుగా మొబైల్ ఫోన్‌ను, ల్యాప్‌టాప్‌ను వారికి ఇవ్వాల్సిన అవసరం లేదని న్యాయవాదులు కేటీఆర్‌కు చెప్పినట్టు సమాచారం.

## ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్‌స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ఎలాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ఎ÷-లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

## ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచన భేష్

(మొదటి పేజీ తరువాయి)

కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుంద న్నారు. ఈ నిర్ణయం నితిన్ గడ్కరీకి మోదీ సారథ్యంలోని ప్రజా పాలన పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన 'ఎక్స్'లో చేసిన పోస్టును పవన్ రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించారు. అయితే కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్- కమర్షియల్ వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పలు నిబంధనలు ఉండే అవకాశముంది.

## బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

- హైదరాబాద్ అనుకూలమనన్న సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 18:** హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని రేవంత్ వివరించారు. ఇప్పటికే హైదరాబాద్ లో డిఫెన్స్ కు సంబంధించి వివిధ సంస్థలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ / సీఈవో డా, జైతీర్థ్ ఆర్. జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్, డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీ.ఏ. శ్రీనివాస మూర్తి, తదితరులు సీఎంతో భేటీ అయ్యారు. దేశంలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమని చెప్పారు.బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణ, హైదరాబాద్‌ను ఎంచుకోవాలని, ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం వాదనలపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం సానుకూలంగా స్పందించింది. ఈ భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.



# ధరణి పుట్టినరోజున ప్రభుత్వ పాఠశాలలో నోట్‌బుక్స్ పంపిణీ...



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 18:** బుధవారం ఎంపీ యుపిఎస్ బేరువాడ పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు 60 మంది విద్యార్థులకు దాదాపు 400 నోటు బుక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. దాదాపుగా పదివేల రూపాయల వర్తుకల నోటుబుక్కులను జూకంటి కుమారస్వామి వారి కుమార్తె ధరణి పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాలేరు యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడం చాలా మంచి విషయం. ఈ విధంగా సహాయం చేయడం వలన పేద విద్యార్థులకు విద్యలో సహకరించినట్టుగా ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచిత యూనిఫార్మ్ ఉచిత పాఠ్య పుస్తకంలో పాటు మధ్యాహ్న భోజనం విషయ నిపుణులతో బోధన జరుగుతున్నది. కావున పేద విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. కార్పొరేట్ పాఠశాలలో హంగులకు రంగులకు మోసపోకండి ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వ పాఠశాలకు పంపినట్లయితే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఆ తరగతికి ఆ విద్యార్థి సాధించవలసిన విద్యా ప్రమాణాలు అన్నిటిని సాధించే విధంగా కృషి చేస్తామని యువత మరియు గ్రామ పెద్దలు ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరుతున్నారు. జూకంటి కుమారస్వామి మాట్లాడుతూ నేను పోస్ట్ గ్రాడ్యుయప్రభుత్వ పాఠశాలలో విషయ నిపుణులు మరియు విశేష అనుభవం ఉన్న ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. కావున వారు నాణ్యమైన మరియు గుణాత్మకమైన విద్యను అందిస్తారని వారిపై నమ్మకం ఉంచి ఈ పాఠశాలలో చేర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రఘు గారు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాజు, వాగ్య, ఫైజరుద్దీన్, శ్రీనివాస్ శ్రీలత ముత్యం శ్రీను రాహుల్ కుమార్ మొదలగువారు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలోని అంతర్జాతీయ యోగ అవగాహన బైక్ ర్యాలీ

● యోగ జీవన విధానంలో భాగం కావాలి: యోగ గురువు పానుగంటి శశిధర్





**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 18:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని బుధవారం పతంజలి యోగ సమితి స్థాపకులు అధ్యక్షులు పానుగంటి శశిధర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బైక్ ర్యాలీతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక షాద్ నగర్ ముఖ్య కూడలి నుండి యోగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంపిటిఓ ఆఫీస్ నుండి ప్రారంభమైన యోగా ర్యాలీ ప్రధానగా షాద్ నగర్ పట్టణలోని పలు కాలనీలలో, వీధులలో బైక్ ర్యాలీ పెద్ద ఎత్తున కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజలకు యోగాపై అవగాహన కల్పించారు. మంచి ఆరోగ్యం, మాన సిక ప్రశాంతత, కోసం రోజు వారి యోగ అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు రామచంద్రయ్య, రామయ్య, గవ్వయ్య, విజయ్ కుమార్, కుమారస్వామి, మురళి, వెంకటరామిరెడ్డి, యోగాని అభ్యసించేవారు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ మార్కింగ్ పరిశీలన

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 18:** బుధవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, గార్ల మండలం, సీతంపేట, పోచారం, బయ్యారం మండలం, కొత్తపేట గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదవారి ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన ఈ పథకం జిల్లాలో క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఉన్నారని, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉంటూ పనులు నిర్వహిస్తున్నారన్నారు. మున్సిపల్ పరిధి, గ్రామపంచాయతీలలో సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ పనులలో వేగంగా చేపట్టుటకు చైతన్యపరచాలని,స్వయం సహాయక బృందాలలో సభ్యురాలుగా ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీలు ఇప్పించాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇసుక తదితర సౌకర్యాలను కల్పించుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.ప్రత్యేక అధికారులు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వార్డు అధికారులు హౌసింగ్ రెవెన్యూ పంచాయతీరాజ్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాలను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయుటకు కృషి చేయాలని ఆయన కోరారు.



# కాంగ్రెస్‌తోనే పేదల ఇంటి కల సహకారం అవుతుంది

● పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 18:** వరంగల్ జిల్లాలో నెక్కొండ మండల పరిధిలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని, పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. పత్తిపాక, కస్న తండా, గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే గేయంగా పనిచేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా తిరుమల్,మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కెవి సుబ్బారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, పత్తిపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పార్టీ ఉసిల్లపాటి రాజు, బొల్లె బోయిన సురేష్, కాస్న తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, మాజీ సర్పంచ్ బాలాజీ, ఉపసర్పంచ్ తులసిరాం, వెంకన్న రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ కోసం ముందుంటా నాకు ప్రజలకు అడ్డుగా ఉన్నది ఏదైనా సరే వదిలేస్తా...

● కిసాన్ పరివార్ సంస్థ సీఈవో పదవికి రాజీనామా చేసిన బహుజన వాది డాక్టర్ వివేక్ ● ఇట్టి నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన మహబూబాద్ జిల్లా డాక్టర్ వివేక్ సైన్యం



**తొలి అక్షరం/మరిపెడ జూన్ 19:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నెహ్రూ సెంటర్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ వివేక్ మాట్లాడుతూ చాలా ఉద్వేగభరితమైన మాటలు మాట్లాడారు ప్రజాసేవలో భాగంగా డాక్టర్ వివేక్ చూసే సంస్థ కిసాన్ పరివార్ లిమిటెడ్, సీఈఓ గా రాజీనామా చేస్తున్నట్టు సంచలనంగా వెల్లడించారు ఇకపై DSFI విద్యార్థి సంఘం ను సంస్థాగతంగా దేశవ్యాప్తంగా బలోపేతం చేయడానికి, భవిష్యత్తులో సమరసిల పోరాటాలు నిర్వహించడానికి సంసిద్ధం అయ్యానని, విద్యారంగా,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు జూన్ 12 న నా పుట్టినరోజు సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పోలీసులు 3 గురి కేసు నమోదు చేయడం జరిగింది నేను తప్పు చేస్తే కేసు పెట్టాల్సిందే - కానీ చట్టం అందరికి సమానమే, కాబట్టి తప్పు చేసే ప్రతిఒక్కరిపై పెట్టాలని, కక్ష్యపూరితంగా వ్యవహరించడం కరెక్ట్ కాదు అని అన్నారు మహబూబాబాద్ జిల్లా ప్రజలందరికీ వరద సమయంలో 22 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఆపదలో వున్న ప్రజలను ఆదుకున్నందుకు కేసు పెట్టినారా విద్యార్థులకు,విద్యాసంస్థల్లో ఫ్యాన్ లేక ఇబ్బందులు పడుతుంటే జిల్లా వ్యాప్తంగా వారికి సహాయం చేసినందుకు కేసు పెట్టినారా నా బర్త్డే సందర్భంగా డోర్నకల్ మండలం హున్య తండాలో నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించి ఇచ్చినందుకు కేసు పెట్టినారా ఇలా చెప్పుకుంటూ పోతే 25 సంవత్సరాల నుండి చేసిన సేవలు ఎన్నెన్నో ఉన్నాయి అని, అంటూ పోలీసులను ప్రశ్నించారు ఇట్టి నిర్ణయం పై మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఆయన అభిమానులు ఆయన వెంట నడుస్తున్నటువంటి నాయకులు నిరంతరం ప్రజల మధ్య ఉంటా అనడంతో ఆనందం హర్షం వ్యక్తం చేశారు

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 18:** జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ ఆదేశాల మేరకు నెల్లికుదురు మండల ప్రత్యేక అధికారి/జిల్లా హార్టికల్చర్, సెరికల్చర్ అధికారి జినుగు మరియన్న బుధవారం మండలంలోని వావిలాల, ఆలేరు, బంజార, శ్రీరామగిరి, మునగలవీడు, జామతండా, నల్లగుట్ట తండా, మొదలైన గ్రామ పంచాయతీలను సందర్శించి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వివిధ దశలలో ఉన్న అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ పనులు వేగవంతం చేయాలని అలాగే పునాదులు,ఇతర నిర్మాణ పనులు పూర్తి స్థాయి లో పూర్తి చేయాలని తెలిపినారు.ఇందిరమ్మ ఇళ్లకు నిర్మాణ మార్కింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.బాలరాజు,మండల పంచాయతీ అధికారి బి. పద్మ, హౌసింగ్ ఇంజనీరు అనిల్, ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మంద ఉదయ్ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/రామన్నపేట, జూన్ 18:** రామన్నపేట మండలం టిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి మంద ఉదయ్ జన్మదిన వేడుకలు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు కళ్లెం స్వామి టిఆర్ఎస్ యువ నాయకులు పావురాల నరసింహ యాదవ్ కళ్లెం ఆంజనేయులు రుద్రవరం రాకేష్ ఉప్పలపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 23 నా సర్దార్ నగర్ గ్రామ తైబజార్ వేలంపాట




**తొలి అక్షరం/షాబాద్, జూన్ 18:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సర్దార్ నగర్ గ్రామం యొక్క తైబజార్ వేలంపాట తేదీ 23/06/2025 నాడు ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించబడుతుంది.ఈ తై బజార్ వేలంపాటలో పాల్గొనాలనుకునేవారు ప్రవేశ రుసుము 2000/- రూపాయలు (యస్ బి ఐ) బ్యాంకు సర్దార్ నగర్ నందు డిమాండ్ డ్రాఫ్ట తీసి సర్దార్ నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కు అందజేయగలరు.

# ఎంపియుపీఎస్‌కి 10 వేల సౌండ్ సిస్టం బహుకరన


- మాజీ సర్పంచ్ గనగానీ మాధవి మల్లేశం గౌడ్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ఎంపియుపీఎస్ పాఠశాలకు గ్రామ తాజామాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ 10,000 రూపాయల విలువ గల సౌండ్ సిస్టంను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి గనగాని మల్లేశం గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మక్తాల నర్సయ్య గౌడ్,వివీకే మక్తాల విజయలక్ష్మి, గ్రామ పెద్దలు కన్నెబోయిన దశరథ యాదవ్, తాళ్ళపల్లి యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మాగంటి గోపినాథ్ పెద్దకర్మలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుధవారం రోజున హైదరాబాద్ లోని, జూబ్లిహిల్స్ శాసనసభ్యులు కీ.శే. మాగంటి గోపినాథ్ పెద్దకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆమె వెంటా ఆలేరు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ పట్టణ యువ నాయకుడు బూడిద నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ పటిష్టం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసి, ఎంపీటీసీ, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు , సర్పంచులు, వార్డు సభ్యులు అత్యధికంగా గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

# తీన్మార్ మల్లన్నను కలిసిన టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అమృత



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18: హైదరాబాద్ బోడుప్పల్ లో క్యూ న్యూస్ ఆఫీసులో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని బుధవారం కలిసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షాబాద్ అమృత , టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి , రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కెనపల్లి గణేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు వైనాల లింగన్న ,టీఆర్ఆర్ఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు రాజు ,రజక సీనియర్ నాయకులు శంకర్ పల్లి బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీద్ బాబా ఆధ్వర్యంలో క్రిస్టాల్ టౌన్ షిప్ కాలనీలో కృష్ణ వాటర్

## - హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని హనుమాపూర్ రోడ్డుపక్కన గల బాబా ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఎం ఏ,మజీద్ బాబా ఆధ్వర్యంలో క్రిస్టల్ టౌన్ షిప్ కాలనీలో కాలనీవాసుల కోసం ప్రత్యేకంగా కృష్ణ వాటర్ ను అందించడానికి బుధవారం రోజున భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాబా ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత మజీద్ బాబా మాట్లాడుతూ మా యొక్క కస్టమర్లకు,కాలని వాసులకు సరిపడు నీటి వసతి ఉన్నప్పటికీ కృష్ణ నీరుని అందించడానికి ఈ కార్యక్రమం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డర్లు బాబా ఇన్ఫ్రా డెవలపర్స్ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షున్ని సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18: యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెసు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంత రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంతు గౌడ్, దేశపాక కృష్ణస్వామి, బొడిగెసుదర్శన్, దంతూరి లక్ష్మయ్య, పి.రాజయ్య, గొలనుకొండ బాలరాజు, దంతూరి గోపి, సౌటా వెంకటేశంలు పాల్గొన్నారు.




# పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- విద్య, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి





తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 18: డిఎన్టిపిఎస్ రాజ్ మాన్సింగ్ తండా పెద్దవంగర మండల్, ఎంపీపీ ఎస్ హజారియా తండా మహబూబాబాద్ మండల్ పాఠశాలను 12 సంవత్సరాల తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ప్రోత్సాహంతో పునః ప్రారంభం చేయబడింది ఇట్టి కార్యక్రమం జరిగింది. జిల్లా పౌర సంబంధం శాఖ అధికారి రాజేంద్రప్రసాద్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందంతో మండల విద్యాధికారి బుద్ధారం శ్రీనివాస్, పెద్దవంగర మండలం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరి స్పెషలాఫీసర్ కళాధర్, అదే విధంగా జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, మహబూబాబాద్ మండలం ఎంయుఎస్ వెంకటేశ్వర్లు, ఏసీజీ మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మందుల శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంచాయతీ సెక్రటరీలు అంగన్వాడి వారు ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు అందరి సమక్షంలో అద్వితీయ రీతిలో ప్రారంభించబడ్డాయి.అదేవిధంగా పిఎం శ్రీఅవతాపురం పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు ఇప్పటినుండే పబ్లిక్ పరీక్షలు ఏ విధంగా సన్నద్ధం కావాలో ఏ రకమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి లిటిల్ టీచర్ లిటిల్ లీడర్ కాన్సెప్ట్ ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలో పాఠశాలకు తప్పనిసరిగా రోజు హాజరైతే ఏ రకమైన అనుకూల ఫలితాలు విద్యార్థులకు అభ్యసనలు లభిస్తాయి ఈ విద్యా సంవత్సరం ముగిసే లోపు విద్యార్థులు రాసే పరీక్షల ద్వారా వారి యొక్క ప్రజెంటేషన్ స్కిల్స్ అదేవిధంగా హ్యాండ్ రైటింగ్ అన్నింటిలో మార్పులు వచ్చి పరీక్షల పట్ల భయం పోయి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బాగా రాస్తారని ప్రోత్సహించడం జరిగింది,

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

- పాల్గొన్న మాజీ సర్పంచ్ కానుగు బాలరాజు గౌడ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొందిన మొదటి దశ లబ్ధిదారులు భూమి పూజ కార్యక్రమం వంగపల్లి మాజీ సర్పంచ్, యాదగిరిగుట్ట మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ హాజరై భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరిగిందని లబ్ధిదారులు ఇండ్ల భూమి పూజలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని దశలవారీగా మరిన్ని ఇల్లు మంజూరు అవుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇండ్లు మంజూరు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, మాజీ వార్డు సభ్యులు, కారోబార్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ప్రైవేటు స్కూల్ యాజమాన్యం ఏడి(డిఈఓ)కి వినతిపత్రం అందజేత



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం మరియు మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యం యాదాద్రి భువనగిరి జిల్లా డి ఈ ఓ కార్యాలయంలో ఏ డి ప్రశాంత్ రెడ్డిని కలిసి యాదగిరిగుట్ట పట్టణంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ అని బోర్డు పెట్టి విద్యార్థులను చేర్చుకుంటున్నారని, వారికి ఎలాంటి ప్రారంభ అనుమతి లేదని, దీనివలన విద్యార్థులు వారి విద్యా సంవత్సరంను కోల్పోవడం జరుగుతుందని, ఎలాంటి అనుమతి లేక నడుపుతున్న విద్యా సంస్థలు మీద కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా నూతనంగా స్థాపించబడిన విద్యాసంస్థలను అనుమతి ఉందా లేదా అని చూసి పిల్లలను చేర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి విజ్ఞాన్ హై స్కూల్ , జి.భాస్కర్ గౌడ్ శ్రీ విద్యానికేతన్ హై స్కూల్, ఎం.దుర్గాప్రసాద్ శ్రీ గౌతమ్ హై స్కూల్ ,ఎస్. ప్రభాకర్ రెడ్డి విజ్ఞాన్ హై స్కూల్ వంగపల్లి ,జి. శ్రావణ్ కుమార్ ప్రగతి స్కూల్, ఉన్నారు.

# పేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తున్న కాంగ్రెస్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఒకటవ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వ అధికారుల మరియు ప్రజా ప్రతినిధుల సమక్షంలో ముగ్గు పోసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా తమ సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ స్రవంతి,దోనకొండ కృష్ణ, ఎం డి బాబా,లబ్ధిదారులు,మొదలగు వారు పాల్గొన్నారు.

# కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంచర్ షాప్ ప్రారంభం

- నిరుపేదలకు జీవనోపాధికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కొప్పుల హరిదీప్ రెడ్డి







తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన మంగ జానయ్య గత కొన్ని సంవత్సరాలనుండి చిన్న పంచర్ షాపు పెట్టుకొని జీవనం గడుపుతున్నాడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో పెద్ద పంచర్ షాపు బుధవారం రోజున ప్రారంభించడం జరిగింది. మంగ జానయ్యకి పంచర్ షాపు డబ్బా చేయించి జీవనోపాధికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంగ జానయ్య మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉంటూ ఆపదలో ఉన్న వారికీ ఆర్థిక సహాయం అందజేస్తున్న కొప్పుల హరిదీప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాట వెంకన్న, సోలిపురం వెంకట్ రెడ్డి,గుణవేణి స్వామి,మంగ శ్రీనివాస్, పెసరకాయల నర్సిరెడ్డి, గుర్రం మల్లేష్, మేడి శ్రీనివాస్,దండు ప్రసన్న, దండు రమేష్,యాట మల్లేష్, దండు నరేష్,మచ్చగిరి, దండు హరీష్, దండు నవీన్,శశి కుమార్, క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాసాలమర్రి గ్రామానికి వస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- ఆకుల ఆగవ్వకు ఇందిరమ్మ ఇళ్ల మొదటి ప్రొసిడింగ్ ఇవ్వనున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గురువారం రోజు ఉదయం 9:00 గంటలకు ఆదాయం మరియు గృహనిర్మాణం సమాచార,ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వాసాలమర్రి గ్రామంలో 227 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వులను పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా వాసాలమర్రి గ్రామంలో సభ స్థలాన్ని పరిశీలించి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుర్కపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామానికి విచ్చేసిన సందర్భంలో వాసాలమర్రిని అభివృద్ధి చేయాలని కోరగా అధికారులు వాసాలమర్రి గ్రామంలో సర్వే చేసి రిపోర్టు ఇచ్చారని, రేపు తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్నట్లు తెలిపారు. వాసాలమర్రి గ్రామాన్ని గత ప్రభుత్వం అభివృద్ధి చేస్తానని చెప్పి వదిలేసారాని చెప్పారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే వాసాలమర్రి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు వాసాలమర్రి గ్రామంలో సుమారు 227 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వాసాలమర్రి గ్రామంలో అల్లనేరడి పళ్ళ ఇచ్చి ఆగం చేసిన అగవ్వకు మొదటి ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్ అందజేయనున్నట్లు తెలిపారు. కులగొట్టిన వాసాలమర్రి గ్రామాన్ని రేవంత్ రెడ్డి సహకారంతో కడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రేపు వాసాలమర్రి గ్రామంలో జరగబోయే సభకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.

# కుమ్మర్ల తొలి బోనం జాతర సందర్భంగా కరపత్రం ఆవిష్కరణ



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో బుధవారం రోజున భువనగిరి కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కుమ్మరి సంఘం ఆదేశాల మేరకు తొలి బోనాలను పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు నడికుడి జయంతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ ల ఆదేశానుసారం తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి వీరేశం, రాష్ట్ర వృత్తిదారు అధ్యక్షులు గుండాల గోవర్ధన్ పాల్గొని తదనంతరం కుమ్మరి తొలి బోనం జాతర కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. కుమ్మరి సంఘం భువనగిరి జిల్లా 16 మండలాల కులస్తులకు జిల్లా కార్యవర్గం నూతన కమిటీ అందరి కులస్తులను ఒక వేదిక దగ్గరకు తీసుకురావడానికి బుధవారం రోజు రాష్ట్ర నాయకుల సమక్షంలో అడహాక్ కమిటీ కన్వీనర్ గా దరిపల్లి ప్రవీణ్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదనంతరం కో కన్వీనర్ గా ఓరుగంటి గోపాల్ ని ఎన్నుకోవడం జరిగింది. మరియు కమిటీ సభ్యులుగా డీసీఎం తాడూరి ఆంజనేయులు, చిన్నగారి బలరాం, తాడూరి రాజ్ కుమార్, తాడూరి బాల మల్లయ్య, అల్లం దుర్గా రమేష్, వంగూరి రాజు, విటల్ స్వామి, గుమ్మడెల్లి రమేష్, చిన్నగారి కృష్ణ, మహేష్ ఈ సందర్భంగా అడహాక్ కమిటీ కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరి తొలి బోనాలను మే నెల 26వ తారీకు గురువారం రోజున శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ గుడి లోయర్ ట్యాంక్ బండ్ హైదరాబాద్ నందు నిర్వహిస్తున్నామని ఆ రోజున తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి కుమ్మరులు అందరూ పాల్గొని తొలి బోనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడహాక్ కమిటీ కో కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. భువనగిరి, పోచంపల్లి, బీబీనగర్ యాదగిరిగుట్టతో పాటు అన్ని మండలాల కుమ్మరి సంఘం అధ్యక్షులు కార్యదర్శులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ11ఏళ్ల సంకల్ప సభ

- మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఘనంగా
- ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బిజెపి కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక అనేక సంక్షేమ పథకాలతో జన్ధన్ ఖాతాల ద్వారా ప్రతి పేదవానికి బ్యాంకు ఖాతా అందించడం జరిగింది. ఈరోజు ఫోన్ పే గూగుల్ పే వాడుతున్నారు. 10 కోట్ల మంది మహిళలకు ఉజ్వల గ్యాస్ అందజేశారు. మహిళల ఆత్మగౌరవం కాపాడడానికి మరుగుదొడ్లు కట్టించారు. కిసాన్ సమాన్ నిధి కింద రైతులకు ఆర్థిక సాయం అందజేశారు. భువనగిరి జిల్లాకు ఎయిమ్స్ వైద్యశాల ఏర్పాటు చేశారు. మెడికల్ కాలేజీ, కేంద్ర విద్యాలయం, పాస్పోర్ట్ కార్యాలయం, ఎంఎంటీఎస్ రైలు మార్గం అందజేశారు. అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఇస్తున్నారు. ఉచిత బియ్యం కూడా ఇస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, ప్రోగ్రాం కన్వీనర్ పిసరి తిరుమల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కోశాధికారి సోమ నరసయ్య, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి యాదవ్, జిల్లా నాయకులు బొబ్బిల ఇంద్రారెడ్డి , బొట్టు అబ్బయ్య ,బొట్టు కృష్ణయ్య, నాగం సత్తిరెడ్డి, రాగటి మచ్చగిరి,పైల్ల ప్రశాంత్ , సైరెడ్డి చంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, లోడి వెంకటయ్య, బండ సోమయ్య, లోడి బద్రి , పొడుగు వెంకటేశం, మేడి సాగర్, కృష్ణమూర్తి ,మజ్జిగ నరేష్, బొజ్జ పవన్, బబ్బురి వీరస్వామి, కోల అనిల్, ఎరుకల వాసుదేవ్, శ్రీహరి, శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి పచ్చిమట్ల చేయూత

- ఇచ్చిన మాట ప్రకారం మృతుని కుమార్తెలకు స్కూల్ ఫీజు చెల్లింపు
- పచ్చిమట్ల శివరాజ్ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అండగా నిలిచారు.గ్రామానికి చెందిన గుర్రం రామచంద్రయ్య కుమారుడు గుర్రం బిక్షపతి (45) ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా, ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ చేయూతనివ్వాలని నిర్ణయించుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఇద్దరి కుమార్తెల చదువులకు సంబంధించి స్కూల్ ఫీజులు మరియు బుక్స్ చెల్లించేందుకు హామీ ఇచ్చారు. అదే విదంగా చిన్న కుమార్తెకి మిగతా 3 సంవత్సరముల ఫీజు అనగా (10th క్లాస్ వరకు )గూడా కడతానని హామీ ఇచ్చినాడు. ఇచ్చిన హామీ మేరకు బుధవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని ఇండియా మిషన్ హై స్కూల్ యాజమాన్యానికి 60000/- వేలు చెల్లించి ఆ నిరుపేద కుటుంబానికి ఆసరాగా నిలిచారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ కి కృత్ణతలు తెలిపారు. ఈకార్యక్రమములో చందుపట్ల మాజీ సర్పంచ్ వల్లందాస్ ఆదినారాయణ, బింగి బిక్షపతి పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు,చింతకింది శ్రీధర్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి, బింగి వైకుంఠం పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, కస్తూరి బిక్షపతిపద్మశాలి సంఘం చేనేత జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ చందుపట్ల గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్, చిన్నం వెంకటేష్, జమ్ముల కుమార్ యూత్ మండల కార్యదర్శి, గుర్రం చిన్న పుల్లయ్య, గుర్రం జనార్దన్, గుర్రం బిక్షపతి, మాజీ వార్డు మెంబర్ గుర్రం శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పస్నీర్ రాములు, వేముల నరేష్ రెడ్డి, పులి రాజు, చిన్నం రవికుమార్, చిన్నం జగదీష్, దంతూరి సత్తయ్య గౌడ్, పిట్టల జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

# అతిసారంపై తల్లులకు అవగాహన కార్యక్రమం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 18:** బుధవారం స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన తల్లుల సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వైద్యాధికారి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో అతిసార వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రజలు పరిశుభ్రమైన తాగునీరు మాత్రమే తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలని, పిల్లలకు సరియైన శుభ్రత ను పాటించడం వంటివి, మలవిసర్జన తదుపరి ఆహారం తీసుకోవడానికి ముందు ఇంటిలోని పెంపుడు జంతువులను ముట్టినప్పుడు చేతులను శుభ్ర పరుచుకోవడం ముఖ్యమని తెలిపారు.అతిసార లక్షణాలు కనబడిన పక్షంలో తక్షణమే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి ఉచిత వైద్యం పొందాలని సూచించారు. అలాగే ఓఆర్ఎస్ తో పాటు జింక్ మాత్రలను వినియోగించడం ద్వారా డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చని ఆయన తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంల లో క్షేత్ర స్థాయి హెల్త్ సిబ్బంది ప్రతీ గడప గడపకు వెళ్ళి ప్రజలకు సూచనలు అందజేస్తారని జిల్లా ప్రజలు సహకరించి ఈ ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, స్థానిక వైద్యాధికారి డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, యం పి యాచ్ ఈ ఓ శ్రీనివాస్, సీసీ అనిల్ కుమార్, రాజేందర్, సూపర్వైజర్ పుష్పలీల, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టా పత్రాలు పొందిన మొదటి దశ లబ్ధిదారులు కోరే పుష్ప భర్త క్రిష్ణ, ఎలిమినేటి మురళిక్రిష్ణ తండ్రి రామచంద్రయ్య భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగానీ మల్లేశం గౌడ్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైల్ల దామోదర్ రెడ్డి, రంగ స్వప్న స్వామి, నోముల యాదగిరి,వేముల గణేష్,తవిటి వనజ,మాజీ సర్పంచ్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, బత్తినీ ఉప్పలయ్య, మల్లం సత్యనారాయణ,ఎద్దు వెంకన్న, కోరే మల్లేష్, ఎలగందుల శ్రీనివాస్, గుండెగాని కిరణ్, చిత్తర్ల అనిల్,తొండల అనిల్ ,యాస సుభాష్ రెడ్డి,పంజాల మహేష్ , లోడి వినోద్ మరియు గ్రామ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. మొదటి దశలో మండల కేంద్రానికి 42 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరిగింది.లబ్ధిదారుల ఇండ్ల భూమి పూజలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రెండో దశలో వచ్చే నెలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల మంజూరు జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఎలాంటి ఆటంకాలు,అవరోధాలు తలెత్తకుండా కృషిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్.

# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనకు మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, తుమ్మల శ్రీనివాస్, బండారు నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు జినకల దానయ్య, చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీలు బైకానిముత్యాలు, చంద్రయ్య, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెంబాల శంకర్, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్, ఆవుల సత్యనారాయణ, కసిర బోయిన నరసింహ, పెద్దిటి రంగారెడ్డి, చిలుకమర్రి బ్రహ్మచారి, నరసింహ చారి, పిట్టల సుధాకర్ , కళ్లెం కైలాసం, చిలకమర్రి నరసింహ చారి, గ్రామ కార్యదర్శి రమేష్, వెలిమినేటి యాదగిరి, వెలిమినేట్ శీను, పాల్గొన్నారు.

# అందరం కలిసి కట్టుగా పని చేద్దాం పార్టీని బలోపేతం చేసుకుందాం

- కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్, సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 18:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మహబూబాబాద్ పట్టణం,మహబూబాబాద్ మండలల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రముఖ సంక్షేమ పథకాలలో భాగంగా, కల్యాణలక్ష్మి - షాదీ ముబారక్ పథకం కింద మొత్తం 107మంది లబ్ధిదారులకు రూ.1,082,412రూ, విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మరో 69 మంది లబ్ధిదారులకు రూ. 21,17,00 రూ, విలువైన సీఎం సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గారాబంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సామాజిక న్యాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే ధ్యేయంతో అనేక సంక్షేమ పథకాలు రూపొందించి, విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతీ కుటుంబానికి వెలుగు చేకూర్చే విధంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ప్రజలు ప్రభుత్వ పథకాలపై విశ్వాసం ఉంచి, పూర్తి సద్వినియోగం చేసుకోవాలన్నారు.అందరం కలిసి కట్టుగా పని చేద్దాం పార్టీని బలోపేతం చేసుకుందాం.పార్టీకి సమర్ధవంతమైన నాయకత్వం కావాలి. ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, జిల్లా నాయకులు,మండల నాయకులు, పట్టణ నాయకులు,స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజోపయోగ చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు..







# సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడిచ్చిన రెడ్డి ఐక్యవేదిక

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లాకి చెందిన రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించిన రెడ్డి ఐక్యవేదిక నాయకులు. సుమన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ మేనిఫెస్టో పెట్టింది తానే దాన్ని పట్టించుకోకపోవడం దురదృష్టకరం.మాట ఇచ్చి మర్చి పోయిన ముఖ్యమంత్రి మరియు రెడ్డిలని పట్టించుకోవడం లేదు అని తాను ఇచ్చిన హామీలనే నెరవేర్చమంటున్నమూ, రెడ్డి కార్పొరేషన్ వెంటనే దశ నిర్దేశకాలు చేయకుంటే మలిదశ ఉద్యమం చేపడుతామని హెచ్చరిస్తున్నాముని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్ రెడ్డి అన్నారు.

# ఉత్తమ వైద్యసేవలకు దక్కిన గౌరవమే ఉత్తమ డాక్టర్ అవార్డు

**- ఉత్తమ డాక్టర్ అవార్డు గ్రహిత వెంకట్ రమణను సన్మానించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 18:** ఉత్తమ వైద్యసేవలకు గాను అత్యున్నతమైన ఉత్తమ డాక్టర్ అవార్డు మిరియాల వెంకట రమణ కి రావడం సంతోషించదగిన విషయమని సమాజంలోని అన్ని రంగాలలో పొందే అవార్డ్ ల యొక్క ప్రాముఖ్యతను వెలకట్టలేమని చేసిన సేవలకు గుర్తింపుగా దక్కే అరుదైన గౌరవమే అవార్డు అని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. ఇటీవలే సుమన్ టివి నిర్వహించిన డాక్టర్ అవార్డ్స్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన మిరియాల వెంకట రమణకు ఉత్తమ డాక్టర్ అవార్డు వచ్చిన సందర్భంగా వారి యొక్క హాస్పిటల్ కి వెళ్లి వారిని శాలువాతో సత్కరించి సన్మానించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. రానున్న రోజుల్లో షాద్ నగర్ పట్టణ ప్రజలకు మంచి వైద్య సేవలు అందించి వైద్య రంగంలో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ బీఎస్ సుధీర్ మరియు పలబట్ల శివకుమార్, పలబట్ల బాల్ రాజ్, డాక్టర్ తులసి, అన్వారీ రాజు, కాట సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**తొలి అక్షరం/కోరుట్ల జూన్ 18:** వర్షాకాలం ప్రారంభమవుతున్న దృ ష్ట్యా పలు సమస్యలను ఎమ్మెల్యే గారు మున్సిపల్ అధికారుల దృష్టి కి తీసుకురావడం జరిగింది వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారు లను కోరారు.వెంపేట రోడ్ బ్రీడ్జి కింద వర్షం కురిస్తే నీళ్లు ఆగడం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బది అవు తుందని దానికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.కొన్ని వా ర్డులలో డ్రైనేజీ సమస్యలు ఉండ టం వలన నీరు నిలువగా ఉంటుం దని వెంటనే వాటిని తియించాలని తెలిపారు.ఈ సమావేశంలో మున్సి పల్ కమిషనర్ మోహన్,డి, ఈ నాగేశ్వరరావు రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## వెల్జర్లలో బీసీ కాలనీ మహిళా కమిటీ ఏర్పాటు

- ఫరూక్‌నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ ఆధ్వర్యంలో మహిళల కమిటీ ఎన్నిక

**తొలి అక్షరం/ఫరూక్‌నగర్, జూన్ 18:** రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం వెల్జర్ల బీసీ కాలనీలో నూతన మహిళా కమిటీని ఏర్పాటు చేశారు. ఫరూక్‌నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌదరిగూడ మండల అధ్యక్షురాలు ప్యాట జయశ్రీకాంత్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఫరూక్‌నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జక్కల జలజ మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని, మహిళలందరూ ముందుకు వచ్చి రాజకీయంగా, సామాజికంగా బలపడాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్యంతో తాను నిత్యం మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తూ, మహిళలను ఏకతాటి పైకి తీసుకువస్తున్నట్లు ఆమె తెలియజేశారు. నూతనంగా అధ్యక్షురాలుగా దొడల మంజుల, ఉపాధ్యక్షురాలుగా చాకలి అనిత, ప్రధాన కార్యదర్శిగా డి. సద్గుణ, కార్యదర్శిగా సంజన, సహాయ కార్యదర్శిగా సి. జ్యోతి, కోశాధికారిగా కర్ణం కళావతిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 18:** షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్ లో గల శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో 22వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ముగింపు రోజు బుధవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కట్టా ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దంపతులు, భక్తులు పాల్గొనగా వారిచే ఆలయ అర్చకులు రాఘవేంద్రచార్యుల బృందం సామూహిక వ్రతాలు, ప్రత్యేక పూజలు చేయించారు . అలాగే స్వామివారికి మంగళవారం మహిళలు పోసిన వడిబియ్యం ఉడకపెట్టడం జరిగింది. అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కొనసాగించారు. ఈ కార్యక్రమాలలో పుర ప్రముఖులు ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సర్కారును నిలదీస్తున్నందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు

- రైతు ద్రోహి రేవంత్ రెడ్డి: నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 18:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అరిగోస పడుతున్నారన్నారు, అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒక్క ప్రాజెక్టుకు ఇటుక పేర్చింది లేదు, ఒక్క కొత్త పథకం అమలు చేసింది లేదనీ మండిపడ్డారు, రేవంత్ రెడ్డి కుర్చీ ఎక్కిన రోజు నుండి ఏడాదిన్నరలోనే ఏకంగా రూ. 1,79,941 కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ సర్కార్ అని ఆరోపించారు, రైతుబంధు అంటే మొట్టమొదటగా గుర్తొచ్చేది కేసీఆర్ మేనిఫెస్టోలో పెట్టకుండా రైతుబంధు ఇచ్చిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందనీ తెలిపారు, నాట్లకు నాట్లకు మధ్య రైతుకు పెట్టుబడి సాయం అందించిన రైతుబంధు కేసీఆర్ దని, ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్న రైతు ద్రోహి రేవంత్ రెడ్డి విమర్శించారు, ఇప్పటి వరకు కాంగ్రెస్ సర్కార్ రైతులకు బాకీ పడ్డ మొత్తం రూ.28,400 కోట్లనీ తెలిపారు, 4 ఎకరాల రైతుకు లక్ష బాకీ పడ్డ కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు. **కేసీఆర్‌పై కాళేశ్వరం విచారణ కాంగ్రెస్ సర్కార్ కుట్ర** కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు నేలలో జలసిరులు పారించిన నాయకుడు కేసీఆర్ ఉమ్మడి పాలకుల చేతుల్లో ఎడారైన తెలంగాణ నేల కోసం, తెచ్చుకున్న తెలంగాణలో ఎట్లైనా నీళ్లు పారాలన్న తండ్లాటకు సజీవ సాక్ష్యం కాళేశ్వరం అని అన్నారు, కాళేశ్వరంతో రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ పై కుట్ర లు చేసింది కాంగ్రెస్ సర్కార్ అని మండిపడ్డారు, కాళేశ్వరం ప్రాజెక్టు ఎంత మహత్తరమైనదో, తెలంగాణ ఎట్లా సస్యశ్యామలమైనదో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ప్రజాక్షేత్రంలోని విశిష్ట వ్యక్తులు పలుమార్లు కీర్తించాయని ఆయన గుర్తు చేశారు, కాళేశ్వరం వివరాలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని, దానికి క్యాబినెట్ ఆమోదం ఉన్నదని ఘోష్ కమిషన్ ముందు నాటి ఆర్థిక మంత్రి, ఇప్పటి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కుండబద్దలు కొట్టారన్నారు, హరీశ్‌రావు సాధికారికంగా, గణాంక సహితంగా, డాక్యుమెంట్‌యుతంగా కమిషన్ ముందు ఉంచారనీ ఆయన తెలిపారు. **కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీస్తున్నందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతి అక్రమాలపై ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో నిలదీస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులు విచారణలు బాణాయిస్తున్నారని అన్నారు, దొంగ పెట్టుబడులతో కాంగ్రెస్ దొంగల ఘరానా మోసాలకు పాల్పడుతుందని, ఊరు పేరు లేని కంపెనీలతో కోట్లలో పెట్టుబడులు అంటూ సెల్ఫ్ డబ్బా అని విమర్శించారు, నాడు కేసీఆర్ పాలనలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఘనత కేటీఆర్ ది, ఫార్ములా–ఈ రేస్ దేశంలో తొలిసారి హైదరాబాద్‌లో నిర్వహించి తెలంగాణ ఖ్యాతిని, హైదరాబాద్ సామర్థ్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఈ పోటీలు చాటిచెప్పాయని తెలిపారు, ఎలక్ట్రిక్ వాహన కంపెనీలు తెలంగాణ వైపు చూశాయి. రూ.760 కోట్ల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు, పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఈ పోటీల్లో కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్ అని మండిపడ్డారు, అకౌంట్ నుంచి అకౌంట్‌కు బదిలీ అయిన డబ్బుల్లోనూ అక్రమాలు జరిగాయంటూ బురద చల్లుతున్నదనీ, ప్రొసీజరల్ లోపమే తప్ప అవినీతి ఏమీ లేదని కాంగ్రెస్ మంత్రులే చెప్తున్నారు. అయినా అవినీతి నిరోధకశాఖను విచారణకు దింపిందని అన్నారు, తప్పుడు కేసులే రేవంత్ రెడ్డి ఫార్ములా అని ఇప్పటికే కేటీఆర్ పై 14, హరీశ్ రావు పై 7, కాళేశ్వరం కమిషన్‌తో వేధింపులకు గురి చేస్తుందని అన్నారు, అందాల పోటీలతో తెలంగాణ పరువు అభాసుపాలయిన నో ఎంక్వైరీ, నో కేస్, అందాల పోటీలతో పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తాయంటూ రేవంత్ సర్కార్ ఊదరగొట్టిందనీ పాలన పక్కనబెట్టి మరీ సీఎం, మంత్రులు అందాల భామల చుట్టూ తిరిగారు, మిస్‌వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి పైసా పెట్టుబడి రాలేదనీ పైగా తనను వేధింపులకు గురిచేశారంటూ మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ తీవ్ర ఆరోపణలు చేయడంతో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువుపోయిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు, రేవంత్ రెడ్డి 'చీప్' మినిస్టర్ లాగానే వ్యవహరిస్తున్నాడని రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారు, ఫోన్ ట్యాపింగ్ పేరిట పీసీసీ అధ్యక్షుడు చేసిన అసత్య ఆరోపణలకు కేటీఆర్ నిన్ననే నోటీసులు పంపారు, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ సర్కారు తన చేతికానీతాన్ని కప్పిపుచ్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి రాద్ధాంతం చేస్తోందినీ దుయ్యబట్టారు, ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేటీఆర్ పై, తమ పార్టీ నేతలపై ఇంతటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటనీ, ఆరు గ్యారెంటీలను, 420 హామీలను పూర్తిగా గాలికొదిలేసి ఇలాంటి దిక్కుమాలిన చర్యలకు పాల్పడితే సహించే ప్రసక్తే లేదనీ, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అత్యంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నేతలకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదనీ ఆయన హెచ్చరించారు, స్థానిక ఎన్నికల్లో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలనే దురుద్దేశంతోనే మరోసారి ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు తప్ప, ఈ లొట్టపీసు కేసుతో ఒరిగేదేమీ లేదనీ, రాష్ట్రాన్ని నడిపించే సత్తా, సామర్థ్యం లేకపోవడంతోనే ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ కుట్రలతో కాలం వెల్లదీసే ప్రయత్నం చేస్తున్నారనీ తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, నార్కట్ పల్లి రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, రామన్నపేట వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, పామనగుండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, నాయకులు కొండ సైదులు, దుబ్బాక శ్రీధర్, సత్యనారాయణ, వంటల చేతన్ కుమార్, పక్కిరు సత్తిరెడ్డి, నడింపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# షాద్ నగర్‌లో ప్రైవేట్ స్కూల్స్ దందాలు

- ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి పత్రం
- ఒక పేరుతో పాఠశాల పర్మిషన్ తీసుకొని ఇంకో పేరుతో పాఠశాలలు నడుపుతున్న మానేజ్మెంట్ వెంటనే చర్యలు తీసుకోవాలి




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 18:** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ పాఠశాలల దందాలు నడుస్తున్నాయనిఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ ఆరోపించారు. బుధవారం మండల విద్యాశాఖ అధికారి మనోహర్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు, మంచి మౌలిక వసతులు, మరియు నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పుకుంటాయి. కానీ, ఈ సౌకర్యాల పేరుతో వసూలు చేసే అధిక ఫీజులు తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఫీజులలో ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా, ప్రవేశ రుసుము, రవాణా రుసుము, కార్యకలాప రుసుము, మరియు నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు, పుస్తకాల కోసం అదనపు ఖర్చులు కూడా ఉంటాయి. ఈ ఖర్చులు మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ కుటుంబాలకు భరించలేని స్థాయిలో ఉంటాయి. నోట్‌బుక్స్ ఖర్చు – ఒక ఆందోళన ప్రైవేట్ స్కూల్స్ తరచూ విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు, మరియు ఇతర అవసరమైన సామగ్రిని తమ స్కూల్ నుండి మాత్రమే కొనుగోలు చేయమని బలవంతం చేస్తాయి. ఈ నోట్‌బుక్స్ ధరలు సాధారణ మార్కెట్ ధరల కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, ఒక స్కూల్ అందించే నోట్‌బుక్ ఇందులో స్కూల్ లోగో లేదా బ్రాండ్ పేరు ఉంటుందని చెప్పి, అధిక ధరను సమర్థించుకుంటాయి. ఈ విధానం తల్లిదండ్రులకు అనవసర ఖర్చును తప్పనిసరి చేస్తుంది. షాద్ నగర్ లో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు వారికీ ఎలా నచ్చితే ఆలా ఫీజులు వసూలు చేస్తూ పాఠ్యపుస్తకాలు మా దగ్గరే కొనాలి అని విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బంది కలుగజేస్తున్నారు... మరియు ఒక పేరుతో పెర్మిషన్ తీసుకొని ఇంకో పేరు పెట్టి విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు కాబట్టి ఎంఈఓ ఈ విషయాలపై వెంటనే స్పందించాలి అని లేకుంటే ఎస్ఎఫ్ఐ గా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి శివశంకర్, వినయ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### అధ్వానంగా ఆసుపత్రి సమస్యలు పరిష్కారం చేసే వరకు

# సిపిఎం పోరాటం ఆపదు

- రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు
- రామన్నపేట ప్రభుత్వాసుపత్రి సమస్యలపై సిపిఎం మహాధర్నా
- ఎండను సైతం లెక్కచేయకుండా రోడ్డుపై బైఠాయింపు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 18:** రామన్నపేట ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న మౌలిక సమస్యలు పరిష్కరించి, వంద పడకల ఆసుపత్రిగా మార్చి మండల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆసుపత్రి ముందు 350 మందితో మహాధర్నా నిర్వహించి అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 ఏళ్లుగా ప్రజలకు సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి కావలసిన ప్రజా వైద్యశాల నేడు శిథిలావస్థకు చేరి కనీస సౌకర్యాలు లేకుండా తిరోగమనం చెంది పేదలకు వైద్యం పెనుభారంగా మారుతుంది అన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పాలకవర్గాలు ఏరియా ఆసుపత్రిగా మార్చి డాక్టర్ల సంఖ్య పెంచి నూతన భవనం నిర్మిస్తామన్న వాగ్దానం కలగానే మిగిలిపోతుందని పాలకులు మారుతున్న పరిస్థితులు మారుతలేవని ఆవేదన వ్యక్తం చేశారు. దశలవారీగా రాజకీయ పార్టీలు ప్రజలు ఉద్యమిస్తున్న అనేకమార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవించిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రజలే స్వచ్ఛందంగా రోడ్లమీద కొచ్చి నిరసన తెలుపుతున్న పరిస్థితి వచ్చిందని అన్నారు. గైనిక్ డాక్టర్లు అందుబాటులో లేక ప్రసవాల సంఖ్య గరిష్టంగా తగ్గిందని దీనికి గల కారణాలను వైద్యాధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. పరిశుద్యం నిర్వాణ లేక తాగడానికి మంచినీళ్లు, మరుగుదొడ్ల సౌకర్యం, ఆధునిక సాంకేతిక వైద్య పరికరాలు అందుబాటులో రోగులు అనేక అవస్థలు పడుతున్నారని ప్రభుత్వాసుపత్రి పై ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లోపించడం మూలంగానే ఈ పరిస్థితికి కారణమైందని వెంటనే పునరాలచన చేసుకోవాలని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కారం చేయకపోతే మండల వ్యాప్తంగా ప్రజల్ని కదిలించి మండల బంధు నిర్వహించి అన్ని రాజకీయ పార్టీలతో ప్రజలు ఉద్భుతం చేస్తామని హెచ్చరించారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ధర్నా అనంతరం ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో సిపిఎం శ్రేణులు



స్థానిక సుభాష్ సెంటర్లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడం జరిగింది స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని సూపరిండెంట్ డాక్టర్ చిన్నా నాయక్ తో చర్చలు జరపగా ధర్నా వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకొని పది రోజుల్లో సూపరిండెంట్ స్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మనం ఉపేందర్ బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనందం కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్ గన్నబోయిన విజయభాస్కర్ గొరిగెసోములు,మీర్ ఖాజా అలీ, భావనలపల్లి బాలరాజు, ఆమనగంటి నాగేష్, బొడిగె రజిత ఎండి రషీద్, గాదె నరేందర్,మైడి గణేష్,వేముల సైదులు, తోలుపునూరి శ్రీనివాస్,







శాఖా కార్యదర్శులు మణికుంట్ల లెనిన్ తాళ్లపల్లి జితేందర్ పులిబిక్షం శానగోండ వెంకటేశ్వర్లు కోనూరు మల్లేశం అంబటి మల్లారెడ్డి గన్నెబోయిన శ్రీనివాస్, గుండాల ప్రసాద్,గోగు లింగస్వామి, పావిరాల మత్స్యగిరి, గంగాదేవి మల్లేశం, మాజీ ఎంపిటిసి బదుగు రమేష్,సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ము అంజమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు శానగొండ రామచంద్రం,,మెట్టు శ్రవణ్ కుమార్,పుట్టల ఉదయ్ కుమార్, గటపాక శ్రీకృష్ణ,నరేష్, సంపతు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు పాస్ చార్జీలు పెంపు.. విద్యార్థులను విద్యకు దూరం చేయడమే...


**● బస్సు పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి ● ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చౌహాన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ● ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్‌కు వినతి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 18:** రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ విద్యార్థుల బస్ పాస్ చార్జీలపై 20 శాతం పెంపు వలన పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని వెంటనే పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చవాన్, సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ప్రభుత్వంని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా జిల్లా అధ్యక్షులు పవన్ చౌహాన్, ఆకాష్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువు నిమిత్తం ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్లి చదువుని కొనసాగిస్తున్న పరిస్థితి ఉందని, ఇప్పటికే పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోడానికి సౌకర్యాలు లేకపోయినా ప్రభుత్వ కళాశాలలు చదువుతూ తమ చదువును కొనసాగిస్తున్నటువంటి తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా బస్ చార్జీలు పెంపుతో పేద విద్యార్థుల పై మరింత భారం పడుతుందన్నారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతానికి పైగా పెంచుతున్నామని ఆర్టీసీ సంస్థ ప్రకటించినదని విద్యార్థులు బస్సు పాస్ ధర 20% పెంపును అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ వ్యతిరేకిస్తుందన్నారు ప్రస్తుతం పెరిగిన ఖర్చులు కారణంగా విద్యార్థులు బస్సు పాసు ధరలు పెంచినట్లు అధికారులు వెల్లడించడం తగదన్నారు. పెంచిన ధరలతో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ,బస్ పాస్ ధరలు పెంచడం ఎంతవరకు సబబు అని అన్నారు. విద్యార్థుల పెంచిన బస్సు పాస్ ధరలను తగ్గించి విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రంగారెడ్డి జిల్లా జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నామన్నారు. బస్ పాస్ పెంపు తో విద్యార్థులు తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కానున్నదని రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 11 లక్షల వరకు బస్సు పాసులు ఉన్నాయని విద్యార్థుల పైన అధిక భారం మోపకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని విద్యార్థుల పెంచిన బస్ పాసులు ధరలు తగ్గించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ నాయకులు ఆకాష్,రాహుల్, శ్రీను, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసిఫ్ నహర్ కాల్వ కట్టను ముందస్తు మరమ్మత్తు చేయాలి

**● సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ● మునిపంపుల గ్రామస్తులతో తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 18:** మునిపంపుల గ్రామ పరిధిలో ఆసిఫ్ నగర్ కాలువ(రాచకాల్వ) శిథిలావస్థకు చేరి అధిక వర్షాలు వస్తే తెగిపోయే ప్రమాదం ఉందని కట్టను వెంటనే మరమ్మత్తులు చేసి పరిష్కృతంగా పేరుకుపోయిన కంపచెట్లను తొలగించి ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. మునిపంపుల సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 100 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆసిఫ్ నగర్ కాలువ కట్ట పూర్తిగా శిథిలావస్థకు చేరి భారీ వర్షాలు వచ్చినప్పుడు నీటి సామర్థ్యం పెరిగి కట్టమీద పొంగిపోవడంతో సమీపంలో ఉన్న దళిత కాలనీ బిక్కుబిక్కుమంటూ కాలమెల్ల తీయాల్సి వస్తుంది అన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు ఉన్నాయని వాతావరణ సూచనలు దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టి ప్రమాదాన్ని అరికట్టాలని అన్నారు. కట్టపై విపరీతంగా పేరుకుపోయి రైతులకు వ్యవసాయ కూలీలకు గీత కార్మికులకు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న కంపచెట్లను ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించి సమస్య పరిష్కరించాలని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు జంపాల అండాలు మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్ శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, పావురాల మచ్చ గిరి,నాయకులు జోగుల శ్రీనివాస్, జంపాల ఉమాపతి,బూడిద బిక్షం,గంటపాక శివకుమార్, అప్పం సురేందర్ సిరిశాల యాదగిరి జోగుల సాయికుమార్ కనుకుంట్ల ఉపేందర్, తుర్కపల్లి నరేష్,జంపాల మహేష్,ఎడ్ల ధనమ్మ,బొడ్డుపల్లి సంధ్య, నోముల మంగమ్మ, గంట పాక అశ్విని,గంప పద్మ,మమతా, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# రామ్ నాయక్‌ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**● గద్దర్ తెలుగు సినీ అవార్డుల జ్ఞాపిక రూపశిల్పికి ఘన సన్మానం**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు)జూన్18:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గద్దర్ తెలుగు సినీ అవార్డుల ప్రదానోత్సవంలో అవార్డు జ్ఞాపికను రూపొందించిన ప్రముఖ అంతర్జాతీయ కళాకారుడు రామ్ నాయక్‌ను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినీటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు చేతుల మీదుగా రామ్ నాయక్ ఈ సన్మానం అందుకున్నారు. ఆయన రూపొందించిన జ్ఞాపికను ఈ సందర్భంగా వక్తలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ....గద్దర్ ప్రపంచ సాంస్కృతిక విప్లవోద్యమ నాయకుడని, తన పాటతో, మాటతో యావత్ తెలంగాణ సమాజాన్ని ముక్తకంఠంతో ఏకతాటి మీదికి తీసుకొచ్చిన వీరుడని కొనియాడారు. గద్దర్ తెలంగాణ తల్లి నిజమైన సుపుత్రుడని, నాలుగున్నర కోట్ల బిడ్డల అసలైన ఆత్మగౌరవ ప్రతీక అని అన్నారు. దానికి పూర్తి రూపాన్ని రామ్ నాయక్ తన అద్భుత కళాకాండంతో గద్దర్ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తన జ్ఞాపిక ద్వారా తనదైన ముద్ర వేశారని ప్రశంసించారు. నేడు తెలుగు చిత్ర పరిశ్రమ జరుపుకుంటున్న గద్దర్ తెలుగు ఫిలిం అవార్డుల ప్రదాన మహోత్సవానికి సినీ కళాకారులకు అందిస్తున్న అవార్డుని గద్దర్ చేయి,గద్దర్ డప్పును అద్భుత కళాకాండముగా చిత్రీకరించి ముందుకు తీసుకువచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ, ప్రముఖ అంతర్జాతీయ కళాకారుడు రామ్ నాయక్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. రామ్ నాయక్ అనేక అంతర్జాతీయ వేదికల మీద తెలంగాణ కళారంగాన్ని తన కళ ద్వారా యావత్ ప్రపంచానికి తెలియజేశారు. అమెరికా, లండన్, కెనడా, దుబాయ్ వంటి అనేక అంతర్జాతీయ వేదికల మీద తను గీసిన బొమ్మలు కోట్లాదిమంది జీవితాలను ప్రభావితం చేశాయి. ఈ సందర్భంగా రామ్ నాయక్ ప్రపంచ పర్యావరణ సంస్థ సభ్యుడుగా ఉండి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు,అంతర్జాతీయ పర్యావరణవేత్త భద్ర అభినందనలు అందుకున్నారు. ప్రకృతి కోసం పరితపిస్తూ ఈ స్థాయికి ఎదిగానని ఆయన గుర్తుచేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనసును కూడా గెలుచుకున్న నిజమైన కళాకారుడు అవడం తన జన్మజన్మల అదృష్టంగా భావిస్తున్నానని రామ్ నాయక్ ఆనందం వ్యక్తం చేశారు. భద్ర మాట్లాడుతూ....రామ్ నాయక్ ఈ అవార్డులను మన చరిత్రకు, మన సంస్కృతికి, మన వారసత్వానికి ప్రత్యేకంగా రూపొందించి ఈ అవార్డుల ప్రదానోత్సవానికి ఒక రూపాన్ని ఇచ్చిన రియల్ హీరో అని అభివర్ణించారు. రామ్ నాయక్ ప్రపంచ పర్యావరణ సంస్థలో కీలకమైన వ్యక్తిగా ఉంటూ, పర్యావరణ ఉద్యమానికి, ప్రకృతిని కాపాడటానికి విశేషమైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ, జాతీయస్థాయి అవార్డులను రూపొందించి కోట్లాదిమంది ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం, గౌరవం, కీర్తి ప్రతిష్టలను రామ్ నాయక్ సంపాదించాలని అభినందించారు. రాబోయే రోజులలో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులు రామ్ నాయక్ చేతిలో ప్రాణం పోసుకోవాలని, తెలంగాణ తల్లి దీవెనలతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# యోగా దైనందిన జీవితంలో ఒక భాగం

**● ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా దోహదపడుతుంది ● జ్యోతిబాపూలే,కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో యోగా కార్యక్రమాలు**

**● ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.కిరణ్ కుమార్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్18:** యోగా దైనందిన జీవితంలో ఒక భాగంగా మారడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి కిరణ్ కుమార్ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని బుధవారం జ్యోతిబాపూలే బాలుర ఆవాస పాఠశాలలో యోగ శిక్షణ తరగతులు ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ, నిపుణులైన శిక్షకుల పర్యవేక్షణలో వివిధ ఆసనాలు, ప్రాణాయామం నేర్పించడం జరిగింది. విద్యార్థులు ఈ తరగతుల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల ఆవాస విద్యాలయంలో యోగాభ్యాసం, ఆరోగ్య పరీక్షలు మధ్యాహ్నం కస్తూర్బా గాంధీ బాలికల ఆవాస విద్యాలయంలో విద్యార్థినులకు యోగాభ్యాసం చేయించారు. యోగా నిపుణులు బాలికలకు యోగాలోని వివిధ భంగిమలు, వాటి ప్రయోజనాలను వివరించారు. అనంతరం, విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందించడం జరిగింది.



# పరిశుభ్రత పచ్చదనం గాంధీజీ నేర్పిన మార్గం

**- కాంగ్రెస్ యూత్ నాయకులు మహమ్మద్ షాకీర్**

**తొలి అక్షరం/రాయికల్ జూన్ 18:** రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రాహం వెనక హైమాక్స్ లైట్ ప్రగణం మధ్యలో రాగి మొక్క పెరగడంతో మిగతా పని రాని గడ్డి పెరిగి మహాత్ముని చుట్టూ అపరిశుభ్రంగా ఉండడంతో స్పందించిన యువజన నాయకులు మహమ్మద్ షాకీర్ తన మిత్ర బృదంతో కలసి గాంధీ విగ్రహం చుట్టూ పిచ్చి చెట్లు తొలగించి పరిశుభ్రంగా ఉంచేందుకు సిమెంట్ ఇసుక కంకర కలపి స్లాబ్ వేసి అక్కడ పెరిగిన అత్యంత ఔషధ గుణాలు కలిగిన రాగి మొక్కను భాద్యత తో మాదిగ కుంట పరిసర లలో నాటారు ఇట్టి సందర్భంగా మహాత్మ గాంధీజీ చెప్పిన సూత్రాలను పాటించి విగ్రహ పరిసరాలను శుభ్రం చేశామని అన్నారు ఈ కార్యక్రమమంలో ఆయనతో పాటు ఇర్ఫాన్ రాకేష్ నాయక్ తదిరులు పాల్గోన్నారు

# లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్‌కు సన్మానం

**తొలి అక్షరం/రాయికల్ జూన్ 18:** రాయికల్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సామాజిక హెల్త్ సెంటర్ ల్యాప్ టెక్నీషియన్ సంతోష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ పట్టణంతో పాటు చుట్టుపక్కల 24 గ్రామాల్లో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ ఇప్పటివరకు సుమారుగా 8000లకు పైగా డయాబెటిక్ పరీక్షలుచేసారని చెప్పారు. ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ ను పలువురు అభినందించారు

# ఎంపియు పాఠశాలలో అక్షరాభ్యాసం

**తొలి అక్షరం/జైపూర్ జూన్ 18:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని వేలాల గ్రామ పంచాయతీలోని ఎం పి యు పి స్ పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసిన ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయురాలు, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజల్లు , గోదారి సాయి కృష్ణ నేత , ఇప్పలపెల్లి బాపు, జేంగిలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ శాంతన్న పార్తివ దేహానికి నివాళులర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్

**తొలి అక్షరం/వనపర్తి జూన్ 18:** వనపర్తి మండలం శ్రీనివాసపురం మాజీ సర్పంచ్ ఉమ్మల్ల శాంతన్న మరణించిన విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల చిన్నారెడ్డి శాంతన్న పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. తదుపరీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇంటి పెద్దను కోల్పోవడం బాధాకరమని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. నివాళులర్పించిన నాయకులు రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు,కోళ్ల వెంకటేష్,భాస్కర్,సురేష్,రాంజీ నాయక్‌లు పాల్గొన్నారు.



## చార్ ధామ్ యాత్ర పూర్తి చేసుకున్న

# తొర్రూర్ శివభక్తులు



- యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ దర్శనం పూర్తి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం), జూన్18:** తొర్రూర్ పట్టణానికి చెందిన శివ భక్తుల బృందం చార్ ధామ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుంది. నర్కుటి అబ్బస్వామి, తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ,తూర్పాటి శివగోపాల్, నర్కుటి మద్దయ్యల ఆధ్వర్యంలో ఈ యాత్ర సాగింది. యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ క్షేత్రాలను దర్శించుకున్నామని వారు తెలిపారు.

**బద్రీనాథ్ దర్శనంతో యాత్ర సంపూర్ణం:**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తొర్రూర్ పట్టణానికి చెందిన శివ భక్తుల బృందంతో కలిసి గురువారం బద్రీనాథ్ స్వామిని దర్శించుకోవడం ద్వారా చార్ ధామ్ యాత్ర సంపూర్ణం కావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.శివయ్య ఆశీస్సులు అందరిపైనా ఉండాలని వారు కోరారు.ఈ పవిత్ర యాత్రలో తూర్పాటి పున్నం వెంకన్న, ఆయన ధర్మపత్ని తూర్పాటి పద్మ,మిరియాల వెంకన్న, కొండపల్లి నరసింహ,నర్కుటి లక్ష్మీపతి,ఉర శివాజీ, తూర్పాటి గోపి,తూర్పాటి శివగోపాల్,ఆయన ధర్మపత్ని తూర్పాటి వెంకటమ్మ,తూర్పాటి శీను,ఆయన ధర్మపత్ని తూర్పాటి ఉమాదేవి,కొండపల్లి హేమలత, నర్కుటి మద్దయ్య,ఆయన ధర్మపత్ని నర్కుటి స్వాతి, పస్తం సాంబ,ఆయన ధర్మపత్ని పస్తం లక్ష్మీసార తదితరులు పాల్గొన్నారు.





# ఆపరేషన్ కగార్‌దే పైచేయి !

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమువుతన్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. గడీల పాలన అంతమొందింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. రాజకీయ నేతల దూకుడు తగ్గింది. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అఇకారంలోకి వచ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని



ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది. రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళనలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.

# భారత్‌కు పశ్చిమాసియా సెగ

ఉరుము ఉరిమి మంగలంమీద పడిన చందంగా ఇరాన్ –ఇజ్రాయెల్ మధ్య రగిలిన యుద్ధజ్వాలల ప్రభావం పరోక్షంగా భారత్‌పై పడే సూచనలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇరాన్– ఒమన్ దేశాలను విభజిస్తూ, పర్షియన్ గల్ఫ్‌కు దారితీసే కీలకమైన హర్మూజ్ జలసంధికి యుద్ధం విస్తరించినట్లు తాజాగా ఆ ప్రాంతంలో మూడు నౌకలు దగ్ధమవడాన్ని బట్టి తెలుస్తోంది. అదే నిజమైతే, భారత్ సహా అనేక దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకుని విలవిల్లాడే పరిస్థితి ఎంతో దూరంలో లేదు. అత్యంత ఇరుకైన హర్మూజ్ జలసంధి ద్వారానే పశ్చిమాసియా దేశాలనుంచి ప్రపంచానికి రోజూ కోట్లాది పీపాల చమురు రవాణా అవుతూ ఉంటుంది.పశ్చిమాసియా దేశాలనుంచి భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం ఈ మార్గం ద్వారానే వస్తుంది. యుద్ధ సమయంలో ఈ మార్గం గుండా వెళ్తున్న చమురు ఓడలపై దాడులు చేసి, వైరిపక్షాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించడం కద్దు. నాలుగు దశాబ్దాల కిందట ఇరాన్ ఇరాక్ మధ్య యుద్ధం మొదలైనప్పుడు హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే చమురు ఓడలపై పరసర్పం దాడులు జరుపుకోవడంతో ప్రపంచ దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకున్న విషయం విస్మరించరాని అంశం. ఇరాన్ ఒమన్ దేశాలను విడదీసే హర్మూజ్ జలసంధిపై ఇరాన్‌దే ఆధిపత్యం. యుద్ధం ముదిరితే ఈ జలసంధిని ఇరాన్ మూసివేసే ప్రమాదం ఉంది. అలాగే ఇరాన్ నుంచి చమురును రవాణా చేసే ఓడలపై ఇజ్రాయెల్ దాడులు చేయనూవచ్చు. దీంతో చమురు అందక అనేక దేశాలు అల్లాడిపోవడం తథ్యం.భారత్‌కు సైతం ఒకప్పుడు ఇరానే అతి పెద్ద చమురు ఎగుమతిదారు. 2019లో అమెరికా ఆంక్షలు విధించడంతో ఇరాన్ నుంచి చమురు దిగుమతులు తగ్గించుకుని, రష్యా, ఇరాక్, సౌదీ



అరేబియాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధిలో దాడులు పెరిగితే చమురు రవాణా స్తంభించిపోయి, ధరలు ఆకాశాన్నంటితే ఆ పరిణామం భారత్‌కూ ప్రమాద హేతువే. మరోవైపు దౌత్యపరంగానూ భారత్ చిక్కుల్లో పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలతో భారత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రెండింటిలో ఏదో ఒక దేశాన్ని ఎంచుకోమంటే అది భారత్‌కు ఆత్మహత్యాసదృశమే అవుతుంది. అందుకే ఎప్పటిలాగే తటస్థ వైఖరిని అవలంబిస్తోంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని నిర్ద్వంద్వంగా ఖండించగా, భారత్ మాత్రం దౌత్యపరమైన మార్గాల ద్వారా యుద్ధానికి పరిష్కారం కనుగొనాలంటూ మధ్యేమార్గాన్ని అనుసరించింది.షాంఘై సహకార సంస్థలో ఇరాన్, భారత్ రెండూ సభ్యదేశాలే అయినప్పటికీ భారత్ గోడమీది పిల్లివాటాన్ని ప్రదర్శించడం అనేక విమర్శలకు దారితీసింది. బ్రెజిల్‌లో వచ్చే నెలలో జరగనున్న బ్రిక్స్ సదస్సు కూడా భారత్‌కు సంకటంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. బ్రిక్స్ దేశాల కూటమిలో ఇరాన్‌కు కూడా సభ్యత్వం ఉండటంతో భారత్ పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా మారబోతోంది. ఇరాన్‌ను సమర్థించడం ద్వారా ఇజ్రాయెల్‌తో విభేదిస్తే అమెరికాతో కోరి కయ్యం తెచ్చుకున్నట్లే అవుతుంది. ఇక, ఇరాన్‌లో భారత్ ఇప్పటికే చేపట్టిన చాబహార్ ఓడరేవు నిర్వహణపై కూడా యుద్ధ మేఘాలు కమ్ముకున్నట్లే కనిపిస్తోంది. ఈ ఓడ రేవు కోసం భారత్ ఇప్పటికే కోట్లాది డాలర్లు ఖర్చు చేసింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఓడరేవు దెబ్బతింటే, అది భారత్‌కు తీరని నష్టం కలిగిస్తుంది. మరోవైపు ఇరాన్‌లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులను క్షేమంగా స్వదేశానికి తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. యుద్ధ నేపథ్యంలో ఇరాన్ గగనతలాన్ని మూసివేయడంతో టెహ్రాన్ నుంచి భూమార్గం ద్వారానే విద్యార్థుల్ని తీసుకురావలసి ఉంటుంది. ఇరాన్– ఇజ్రాయెల్ యుద్ధానికి చరమగీతం పాడేందుకు అగ్రదేశాలు చేయీచేయీ కలపకపోతే చమురు సంక్షోభం ప్రపంచాన్ని కుదిపివేయడం తథ్యం.